అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 16 మే 2023

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కుభీర్

చెట్టు పైనుండి చేయి విరిగిన మండలంలోని పార్డి-బి గ్రామానికి చెందిన మీర్ సికిందర్‌ను సోమవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి తూము రాజేశ్వర్, మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సురేష్, కో ఆప్షన్ సభ్యుడు యఖినొద్దీన్, ఉప సర్పంచ్ తుకారం ఉన్నారు.



వివాహ వేడుకలకు హాజరైన మంత్రి అల్లోల

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ప్యారమూర్ గ్రామ సర్పంచ్ దివ్య - రంజిత్‌రెడ్డి వివాహంతో పాటు స్వర్ణ గ్రామానికి చెందిన మార్కెట్ డైరెక్టర్ కె.మల్లేష్ కుమార్తె లాస్య ప్రియ - కళ్యాణ్ వివాహాలకు సోమవారం రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఉన్నారు.



ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చాలి

- జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్



నవతెలంగాణ-నార్నూర్

యువత ఆటల పోటీల్లో ప్రతిభను కనబర్చాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. సోమవారం మండలంలోని ఏకలవ్య గురుకులం పాఠశాల మైదానంలో ఎంపిపి కనక మోతుబాయితో కలిసి సిఎం కప్ వాలీబాల్, ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత మండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని అవార్డులు పొంది మండలానికి, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. మంచి అవకాశాన్ని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి చంద్రశేఖర్ జాదవ్, పిఏసిఎస్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే, ఎంపిటిసి కళావతి ఉత్తం, ఎంపీడీఓ కావల రమేష్, తహసీల్దార్ ఆర్కా మోతీరాం, ఎంపిఓ స్వప్నశీలా, ఎంఈఓ ఆశన్న, సర్పంచులు కనక సెవంతా ప్రభాకర్, కైలేశ్వరి సాగర్, సూపరింటెండెంట్ గంగాసింగ్, పీడీ విశ్వనాథ్, పిఈటిలు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ రూరల్ : మావల మండల కేంద్రంలో సోమవారం సీఎం కప్ క్రీడా పోటీలను జెడ్పిటిసి నల్ల వనిత ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చన్నారు. తమ ప్రతిభను వెలికి తీసుకోవచ్చన్నారు. గెలుపోటములతో పట్టుదల, కృషి నేర్చుకోవచ్చన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు దేశ స్థాయి వరకు పోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ అరుణ, బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్, దర్శనాల ఏవన్, రాగం గోవర్ధన్, దొగ్గలి రాజేశ్వర్, మహేందర్ యాదవ్, గంగుల కిరణ్, అజీమ్‌ఖాన్, సుధీర్, అశోక్, బాపురావ్, అభిమాన్, నారాయణ, సంతోష్, గంగన్న, ఆసిఫ్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ముగిసిన వేసవి శిబిరం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని గిరిజన విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 15 రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని మణెమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 రోజులపాటు విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కుట్లు అల్లికలు, డాన్స్‌తోపాటు ఇతర కృత్యాలలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న శిక్షణ నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలన్నారు. వేసవి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ ఉద్ధవ్, ఏటిడిఓలు క్షేత్రయ్య, పురుషోత్తం, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణారావు, జిసిడివో శకుంతల, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు అశోక్, సాయిబాబా, ఫిజికల్ డైరెక్టర్ సునీత, ట్యూటర్స్ నాగార్జున, రాజేశ్వరి పాల్గొన్నారు.

వివాహ వేడుకకు ఎమ్మెల్యే బాపురావు, మాజీ ఎంపీ నగేష్



నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రానికి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎండి ఇక్బాల్ కుమారుల వివాహం సోమవారం మండల కేంద్రంలో జరిగింది. నూతన జంటలను ఆశీర్వదించడానికి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, మాజీ ఎంపీ నగేష్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు వెన్నెల అశోక్, రితేష్ రాథోడ్ హాజరై నూతన జంటలను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, మాజీ ఎంపీ నగేష్ ఒకే వేదికపై కూర్చోవడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత విభేధాలున్నా ఒకరికొకరు నవ్వుకుంటూ మాట్లాడుకున్నారని పలువురు చర్చించుకున్నారు.

మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నవతెలంగాణ -ముధోల్

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో మీని స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మండల సీఎం కప్ ఆటల పోటీలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు . క్రీడాకారులను ఎమ్మెల్యే, నాయకులు, పరిచయం చేసుకోని కొంత సేపు ఫుట్‌బాల్ ఆడి క్రీడాకారులను ఉత్సహ పరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. క్రీడాకారులకు క్రీడా మైదానం ఎంతో అవసరమన్నారు. ఇటీవలే ముధోల్‌లో మీని స్టేడియం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు విన్నవించామన్నారు. త్వరలో మంజూరు చేస్తారన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. చదువుతోపాటు క్రీడలు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అయిషా అఫ్రోజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మెన్ తీగల వెంకటేష్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు రాంరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, సర్పంచ్ రాజేందర్, ఎంపిడిఓ సురేష్‌బాబు, ఎంఇఓ మైశాజీ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నాయకులు మురళి, కిష్టయ్య, విశ్వంబర్, సంజీవ్, మనోరంజన్, రమాకాంత్ పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం సీఎం కప్ పోటీలను ఎంపిపి సునీత విశ్వనాథ్ పటేల్, తహసీల్దార్ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు వాలీబాల్ ఆడి ఉత్తేజ పరిచారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నర్సింగ్‌రావు, ఎంపిడిఓ నాగ్‌నాథ్, కార్యాదర్శి గోవిందరాజు, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు కె. గంగాధర్, పిఈటి లత, విద్యార్థులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో సోమవారం సీఎం కప్ క్రీడా పోటీలను జడ్పిటిసి చిన్న రామయ్య, ఎంపీపీ కొండ్ర రేఖ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ముందడుగు వేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని జడ్పిటిసి రామయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సిఎం కప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, అర్లి(కె) సర్పంచ్ రజిని సుధాకర్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపిఓ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ పాకాల గీత, కెజిబివి ఎస్ఓ సునిత, పీఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కడెం : సీఎం కప్ మండల స్థాయి క్రీడలను సోమవారం జడ్పీఎస్ఎస్ కడెం క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఎంపీపీ ఆంటోనీ అలెగ్జాండర్ అధ్యక్షత వహించగా, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అజ్మీర శ్యామ్ నాయక్ ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా తమపై ఉన్న మానసిక ఒత్తిడిని జయించి చదువుల్లో మెరుగ్గా రాణిస్తారని పేర్కొన్నారు. ఎంపీపీ అలెగ్జాండర్ మాట్లాడుతూ గెలుపోటములు ఆటల్లో, జీవితంలో సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడల్లో క్రీడాస్ఫూర్తిని చాటుతూ ఈ క్రీడాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చిన్నయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై కోసన రాజు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండి రఫిక్, మండల కో ఆప్షన్ మెంబర్ హైమద్, మండల క్రీడ నిర్వహణ కార్యదర్శి గంట క్రాంతి, సీనియర్ పీడీ నెమలికొండ ప్రభాకర్, సీనియర్ పీఈటీ షేక్ ఇమ్రాన్, పీటీలు రసజ్ఞ, ధనలక్ష్మి, వెంకటేష్, అనూష పాల్గొన్నారు.


లక్ష్మణచాంద : క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పోటీలలో పాల్గొనాలని తెలిపారు. జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ మాట్లాడుతూ క్రీడాల ద్వారా శరీరక ధృఢత్వం లభిస్తుందన్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్, ఎంపీవో నసీరుద్దీన్, ఎస్సై రాహుల్ గైక్వాడ్ పాల్గొన్నారు.



ముధోల్ : వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



లక్ష్మణచాందలో..



కడెంలో..

సారంగాపూర్ : క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. యువతకు చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమన్నారు. కార్యక్రమంలో అడెల్లి చైర్మెన్ అయిటి చందు, సొసైటీ చైర్మెన్ మాణిక్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఎంపిడిఓ సరోజ, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంఈఓ మధుసూదన్, బీఆర్ఎస్ నాయకులు మాధవ్‌రావు, రాజ్ మహమ్మద్, మధుకర్ పాల్గొన్నారు.

కుభీర్ : ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితోనే ముందుకెళ్లాలని సర్పంచ్ మీరా విజయ్ కుమార్ అన్నారు. కుభీర్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడాపోటీలను సోమవారం మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కవిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ఈజీయస్ టీఎలు, యువ క్రీడాకారులు పాల్గొన్నారు.



బాసరలో..



దిలావర్‌పూర్ : నర్సాపూర్(జి)లో..



సారంగాపూర్‌లో..

ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకంపై అవగాహన

నవతెలంగాణ - సిర్పూర్(టి)



రైతులు ఆర్థికంగా ఎదగడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం కొరకు సబ్సిడీ ద్వారా విత్తనాలు, ఎరువులను అందిస్తుందని, రైతులందరు మొక్కల పెంపకంపై ఆసక్తి చూపాలని ఏఈఓ నేహా తబుస్సం అన్నారు. సోమవారం మండలంలోని టోంకిని గ్రామంలో రైతులకు విత్తనాలు, ఆయిల ఫామ్ మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచాలని అవగాహన కల్పిస్తుందన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి నకిలీ విత్తనాలు, ఎరువులు తీసుకొని మోసపోవద్దన్నారు. గ్రామాల్లోకి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నకిలీ(గ్లైసిల్) విత్తనాలు అమ్మే ప్రయత్నం చేస్తే దగ్గరిలో ఉన్న వ్యవసాయాధికారికి కానీ, పోలీసులకు కానీ సమాచారం అందించాలని తెలిపారు. రైతులు సాగుచేస్తున్న సమయంలో విత్తనాలను, ఎరువులను లైసెన్సు కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే కొనాలని తెలిపారు. విత్తనాల ప్యాకెట్, సీడు బ్యాగుపై కంపెనీ పూర్తి వివరాలతో పాటు బార్‌కోడ్, లైసెన్సు నెంబర్, కంపెనీ అడ్రస్ తదితర అంశాలు తప్పకుండా చూసుకోవాలన్నారు. మహారాష్ట్ర నుండి దళారులు గ్లైసిల్ విత్తనాలు, ఎరువులను తీసుకొచ్చి తక్కువ ధరకే ఎక్కువ లాభం వస్తుందని చెప్పే మోసపూరిత మాటలను నమ్మవద్దని రైతులకు సూచించారు.

రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రిని కలిసిన ఆర్జీయూకేటీ వీసీ

నవతెలంగాణ-బాసర



రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని సోమవారం ఆర్జీయూకేటి వైస్ ఛాన్సలర్ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి విదేశీ పర్యటన వివరాలను వివరించారు. పలు విశ్వవిద్యాలయాల్లోని విద్యా విధానాన్ని, సాంకేతిక పద్ధతులను, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఆయా విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్న విధానం గురించి వివరించారు. డల్లాస్‌లో ఆర్జీయూకేటీ పూర్వ విద్యార్థులు మీట్ అండ్ గ్రీట్ అనే కార్యక్రమంలో పాల్గొనట్లు విసి మంత్రికి తెలిపారు. అనంతరం విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణతో వీసీ సమావేశమై ఆర్జీయూకేటి భవిష్యత్తు ప్రణాళిక, అకడామిక్, పరిపాలన విధానాలపై చర్చించినట్లు వివరించారు.

అంతర్జాతీయ క్రీడాకారుడికి ఘన స్వాగతం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సాఫ్ట్ బేస్ బాల్ పోటీల్లో భారత్ టీం తరఫున ఆడి స్వర్ణ పతకం సాధించిన మండలంలోని తుంపల్లి గ్రామానికి చెందిన రేఖల తనిష్క్ తొలిసారిగా స్వగ్రామానికి రావడంతో సోమవారం ఆదర్శ పాఠశాల అధ్యాపకులతో సహా మేర సంఘం తరఫున ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనిష్క్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందని, తనకు సహకరించిన పాఠశాల సిబ్బందికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు. ర్యాలీలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూడల అశోక్ విద్యార్థిని ఘనంగా సన్మానించారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, పిఈటి తిరుపతి, మేర సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి కార్తీక్, నాయకులు అశోక్, ప్రశాంత్, మురళి, వినోద్, రామస్వామి పాల్గొన్నారు.

రైతుల కోసమే పీఏసీఎస్‌లు



నవతెలంగాణ -ముధోల్

రైతుల అభివృద్ధి కోసమే పిఏసిఎస్‌లు పని చేస్తాయని పిఏసిఎస్ చైర్మన్ తీగల వెంకటేష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించటానికి పిఏసిఎస్ ద్వారా కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి క్వింటాల్ ధాన్యానికి మొదటి రకం రూ.2060, రెండో రకం ధాన్యానికి రూ.2040 చెల్లిస్తున్నామన్నారు. రైతుల అకౌంట్లో ధాన్యం డబ్బులు జమ చేస్తామన్నారు. కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అయిషా అఫ్రోజ్ ఖాన్, మండల రైతుబంధు అధ్యక్షుడు రాంరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, సర్పంచ్ రాజేందర్, మాజీ పిఏ సిఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, నాయకులు మురళి, కిష్టయ్య, సంజీవ్, రమాకాంత్, మనోరంజన్ పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆటో-లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని ఖోడద్-పొన్నారి గ్రామాల మధ్య ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం..సోమవారం గుడిహత్నూర్ మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు ఆటోలో ఖోడద్ గ్రామానికి వస్తున్నారు. కెటిసి కంపెనీకి చెందిన లారీ అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. ఆటోలో ఉన్న నగరోజ బాబు తీవ్రంగా గాయపడ్డాడు. రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఆటో డ్రైవర్ బబ్లు పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. మరో ఐదుగురు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

బేలలో డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని కొనసాగించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వారం రోజుల్లో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బేల మండల కేంద్రంగా పరీక్ష కేంద్రాన్ని కొనసాగించాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. బేల మండల కేంద్రాన్ని అనుకోని అనేక ఆదివాసీ గ్రామాల విద్యార్థులు బేల కేంద్రంగా డిగ్రీ చదువుతున్నారని అన్నారు. సెమిస్టర్ పరీక్ష కేంద్రాన్ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి తరలించడం విద్యార్థులకు దూర భారం, తర్నం బ్రిడ్జ్ పనులు జరగడం, సమయానికి గ్రామాల నుండి మండల కేంద్రానికి, మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి రావడం విపరీతంగా ఎండలు ఉన్న ఈ సమయంలో ఇలా పరీక్ష కేంద్రాన్ని తరలించడం సబబూ కాదని పేర్కొన్నారు. పేద ఆదివాసీ విద్యార్థులకు ఆర్థిక భారం తప్ప మరొకటి కాదని తెలిపారు. పేద ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రాన్ని బేల మండల కేంద్రంలో కొనసాగించాలని కోరారు.

హౌజ్ నెంబర్ సర్వేకు సహకరించాలి

నవతెలంగాణ-నార్నూర్

ఎలక్షన్ కమిషనర్ అదేశానుసారం ప్రజలు హౌజ్ నెంబర్ సర్వేకు సహకరించాలని తహసీల్దార్ ఆర్కా మోతీరాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ నెంబర్ 15లో ఇంటింటా సర్వే నిర్వహించి తప్పులను సరిదిద్దారు. ఇంటిలోని ఓటరు దారుడు హౌస్ నెంబర్, ఓటరు లిస్టులో ఉన్న తప్పులను సరి చేసుకోవాలని అన్నారు. అర్హులైన వారు కొత్త ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది రమేష్, చందు ఉన్నారు



ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీఎం కప్ క్రీడలను సోమవారం ఎంపీపీ కళ్యాణం లక్ష్మి జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ప్రారంభించారు. మొదటగా, క్రీడాకారులను పరిచయం చేసుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో క్రీడా పోటీలను మండల స్థాయితో పాటు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వరకు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సీఎం కప్ అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భగీరథబాయి, ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ వనజరెడ్డి, పల్లి(కె) సర్పంచ్ రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ రేణుక, ఎంఈఓ నారాయణ, ఎంపీఓ దిలీప్ కుమార్, రమేష్‌రెడ్డి, కే ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేశ్వర్, కేదారీశ్వర్‌రెడ్డి, రమాకాంత్, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాంసి: సీఎం కప్ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తాంసి భీంపూర్ మండల ఎంపీడీఓలు శ్రీనివాస్, భూమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు సర్పంచ్‌లతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను గుర్తించి, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలలో నైపుణ్యం కలిగినటువంటి యువకులతో క్రీడలు నిర్వహించి, వారి నైపుణ్యాన్ని గుర్తించి, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అట్లాంటిక్స్, క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు మూడు రోజులపాటు ఈ క్రీడలను మండల కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. యువకులు మారుమూల గ్రామాలలో ఉన్న క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని కనబర్చుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు నిర్వహించడానికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు మంజుల శ్రీధర్‌రెడ్డి, రత్నప్రభ సంతోష్, జెడ్పీటీసీలు రాజు, సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ఉన్నారు.

ఉట్నూర్: సీఎం కప్ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్ అన్నారు. సోమవారం స్థానిక కేబీ ప్రాంగణంలోని సీఎం క్రీడా కప్ పోటీలను ఎంపీపీ పాల్గొని, క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోని మండల స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి, ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు. ఈ ఆటల పోటీలు 17 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



తాంసి



ఉట్నూర్

సీసీ కెమెరాలతో ఎన్నో ఫలితాలు

- పోగొట్టుకున్న బ్యాగు అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీసీ కెమెరాలను అమర్చుకోవడం ద్వారా ఎన్నో ఫలితాలు ఉన్నాయని, వీటి వినియోగంపై ప్రజలు మరింత అవగాహనా పెంపొందించుకోవాలని టూ టౌన్ సీఐ పురుషోత్తం అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని, పలు వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ నుండి ఈనెల 14వ తేదిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలులో ఇంద్రవెల్లికి చెందిన గేడం లత ఆదిలాబాద్‌కు చేరుకుంది. పట్టణంలో ఆటోలో ప్రయాణించిన ఆమె ఆటోలోనే తన బ్యాగ్‌ను మర్చిపోయింది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐతో పాటు ఏఎస్ఐ సిరాజ్, బ్లూ కోర్ట్ అధికారి రమణయ్యతో పాటు రమేష్‌లతో కలిసి సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించి బ్యాగ్‌ను రికవరీ చేశారు. కాగా సోమవారం లతా దంపతులకు ఆ బ్యాగ్‌ను అందించి సామాన్లు సరిచూసుకోవాలని సూచించారు. ఇరవై వేల రూపాయల నగదుతో పాటు పుస్తెల తాడు, గున్నా అలాగే ఉండటంతో పోలీసులకు ఆమె ధన్యవాదాలు తెలియచేశారు. బ్యాగ్ రికవరిలో కీలకంగా వ్యవహరించిన సిబ్బందికి రివార్డును అందించారు.

రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ మృతి

- పొన్నారి గ్రామంలో విషాద ఛాయలు



నవతెలంగాణ-తాంసి

రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని పొన్నారి గ్రామంలో చోటు చేసుకుంది. దీంతో సర్పంచ్ మరణంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం పొన్నారి గ్రామ సర్పంచ్ చింతలపెల్లి సంజీవరెడ్డి సోమవారం ఉదయం ఓ శుభకార్యానికి వెళ్తుండగా ఫోర్‌లైన్ చాంద రహదారిపై నిలిచి ఉన్న లారీని వెనుక నుండి మోటార్ సైకిల్‌తో ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తల నుండి రక్తం రావడంతో చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అయన అందరితో కలిసి మెలిసి ఉండటంతో పాటు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారని గ్రామస్తులు పేర్కొన్నారు. సర్పంచ్ మరణవార్త తెలియగానే గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు. అందరితో స్నేహపూర్వకంగా ఉండేవారని పేర్కొన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ మృతికి సంతాపంగా మండల సర్పంచ్‌లు అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటని అన్నారు.

గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలి

- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-ఉట్నూర్

పోలీసులు గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి సందర్శించి తనఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి సాయుధ బలగాలతో కూడిన బృందం గౌరవ వందనాలు అందించారు. ఉట్నూర్ డీఎస్పీ సిహెచ్ నాగేందర్, సీఐ సైదారావు పుష్పగుచ్చం అందించి సాదరంగా ఆహ్వానించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను చుట్టూ తిరిగి పరిశీలించారు. వివిధ కేసులలో జప్తు చేయబడిన వాహనాలను సంబంధించి సిబ్బందికి ఎస్పీ సూచనలు జారీ చేశారు. సిబ్బంది అందరితో ప్రత్యేకంగా మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకుని విచారించారు. రిసెప్షన్ సెంటర్ నందు పరిశీలించి, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక ఫిర్యాదుదారుని పిటిషన్ వెంటనే నమోదు చేసి సంబంధిత అధికారులకు అప్పగించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించినప్పుడే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలను పెంచుకోవాలని సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని తెలియజేశారు. రాత్రి సమయాలలో అదనంగా గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను కట్టడి చేసే విధంగా ప్రణాళికను రూపొందించి, అవలంబించాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్న సర్కిల్ కార్యాలయాన్ని, ఉట్నూర్ రెండో ఎస్సై కార్యాలయాన్ని రనోవేషన్ నిర్వహించి పునః ప్రారంభించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే పరిశుభ్రత విధానాన్ని, రికార్డులను, లాకప్, సిబ్బంది వేచి ఉండు ప్రదేశాలను, రిసెప్షన్ సెంటర్ నందు ప్రజలకు ఏర్పాటు చేసే సదుపాయాలను, సాంకేతిక నిపుణుల గదులను, రైటర్ గదలను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను, పూర్తి అయిన కేసుల వివరాలను, పెండింగ్‌లో ఉన్న కేసులు వివరాలను కోర్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎల్లవేళలా పోలీస్ స్టేషన్‌లో అప్రమత్తంగా ఉండి మండల పరిధిలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీఐ సైదారావు, ఎస్సై భరత్ సుమన్ పాల్గొన్నారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సమ్మర్ ఉచిత శిక్షణ క్యాంప్ ప్రారంభం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ వేసవి కాలంలో విద్యార్థులు సమయాన్ని టీవీ, సెల్ ఫోన్‌లతో దుర్వినియోగం చేసుకోకుండా సమ్మర్ ఉచిత శిక్షణ క్యాంప్‌ల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రణీత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సమ్మర్ ఉచిత శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని, ప్రారంభించారు. ఈ మేరకు డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ సైన్స్ ప్రాముఖ్యతను, సైంటిఫిక్ టెంపర్ అంశాలు జనవిజ్ఞాన వేదిక వారు నేర్పిస్తారని అన్నారు. ఇలాంటి అంశాలను మనకు రెగ్యులర్ స్కూల్లో చెప్పబడవని అన్నారు. ఈ క్యాంపును అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జీవితంలోని మూఢ నమ్మకాలను ఎదుర్కొని, మంచి పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ రఘురమణ, లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ పటాస్కర్, జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెదోడ్కర్ సంతోష్ కుమార్, నూతుల రవీందర్‌రెడ్డి, కోశాధికారి శ్రీధర్‌బాబు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, లింగారెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి, రంజిత్, మెస్రం రాజు, వెంకటేష్, ఉమాకాంత్, వినోద్ పాల్గొన్నారు.

జొన్న పంటను కొనుగోలు చేయాలని కాంగ్రెస్ వినతి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలో రైతులు రబి పంటగా జొన్నలు పండించారు. వాటిని ప్రభుత్వం 5.16 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని నిర్ణయించడం వల్ల రైతులు ఆందోళనకు గురి కావడం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. ఈ విషయమై సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం ఎకరాకు 10.44 క్వింటాళ్ల కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. హైబ్రిడ్ వంగడాలు వచ్చిన తర్వాత రైతులను అధిక పంటలు పండించడానికి ప్రోత్సహించాలి కానీ ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులు నీరు గారుచే విధంగా ఎకరానికి 5.16 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని నిర్ణయించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పెరిగిన టెక్నాలజీ పరంగా కొత్త వంగడాలు వాతావరణ పరిస్థితి సహకరించడంతో ఈ సంవత్సరం రైతులు ఎకరానికి 15 నుండి 18 క్వింటాళ్ల జొన్న పంట పండించడం జరిగిందన్నారు. ప్రభుత్వం 5.16 క్వింటాళ్ల కొనుగోలు చేస్తే మిగిలిన పంట ఎక్కడ అమ్ముకోవాలో తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. తక్కువ ధరకు ప్రయివేట్ వ్యాపారస్తులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. దీనివల్ల రైతుకు పెట్టుబడి ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మీరు రైతుల బాధను అర్థం చేసుకొని రైతులు పండించిన పంటను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే విధంగా చూడాలని కోరారు. అయితే సానుకూలంగా స్పందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా వెంటనే ప్రభుత్వానికి నివేదిక రాస్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కన్య ప్రభాకర్‌రెడ్డి, ఆదిలాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ్, మాజీ ఎంపీటీసీ ఆరె పోచ్చన్న, జైనథ్ మండలం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగన్న, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, వినోద్, రసం కిష్టు, దండు మధుకర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి ఉన్నారు.



నేటి నుంచి డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఉట్నూర్

డిగ్రీ చదివేందుకు విద్యార్థులు నేటి నుంచి దోస్త్ ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపాల్ ముచ్చ స్వామి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకునేందుకు దోస్త్ నోటిఫికేషన్ విడుదల అయిందని తెలిపారు. నేటి నుంచి దోస్త్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని, దీనికి సంబంధించిన ఉన్నత విద్యా కళాశాలల కన్వీనర్ నోటిఫికేషన్ జారీ చేశారని పేర్కొన్నారు. నోటిపికేషన్ రాకముందే ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రయివేటు జూనియర్ కళాశాలల వద్ద, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, జైనూర్, లింగాపూర్, సిర్పూర్(యు) మండలాల్లో పర్యటించి, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందవచ్చుని సూచించారు. కార్పోరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులను చదవుతో పాటుగా ఆట పాటల్లో రాణించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నమని తెలియజేశారు. అడ్మిషన్లు పొందే విద్యార్థులు నిజ ధృవీకరణ పత్రాలతో దోస్త్.సీజీజీ.గావ్.ఇన్, లో జూన్ 10వ తేది వరకు మొదటి విడుత కింద ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీఏ తెలుగు మీడియంలలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని కోరారు.

రేపే పాలిసెట్ ప్రవేశ పరీక్ష

- 5 పరీక్ష కేంద్రాలు, 1200 మంది అభ్యర్థులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ, వెటర్నరీ, హార్టికల్చర్, ఫిషరీస్ డిప్లమోలలో ప్రవేశం కోసం జరిగే పాలీసెట్-2023 పరీక్ష మే, 17 జరుగుతుందని, బుధవారం ఉ.11.00 గం. నుండి మ.1.30 వరకు నిర్వహిస్తున్నామని ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ భరద్వాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్‌లో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 1200 మంది విద్యార్థులు పాలిసెట్ పరీక్షకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి ఒక గంట ముందుగానే ఉదయం 10.00 గంటలకే అనుమతిస్తారని తెలిపారు. విద్యార్థులు ఉ.10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని ఓఎంఆర్ షీట్‌లోని రెండు వైపులలోని వివరాలు పూర్తి చేసి సంతకం చేయాల్సి ఉంటుందని వివరించారు. విద్యార్థులు తమ వెంట హెచ్‌బి/2బి బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని అన్నారు.

ఒక్కనిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు..

పరీక్ష ప్రారంభమైన తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైన అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోనికి అనుమతి ఉండదని తెలిపారు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కానివారు గెజిటెడ్ అటాచ్డ్ ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఐడి ప్రూఫ్ తీసుకురావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని తెలియజేశారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుందని తెలిపారు. వ్యవసాయ, వెటర్నరీ, హార్టికల్చర్, ఫిషరీస్ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులందరికీ ముందుగా అల్ ద బెస్ట్ తెలిపారు.

భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరికి అందించాలి

- ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అగ్గిమల్ల గణేష్ మహరాజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

దేశంలోని ప్రతి పౌరునికి భారత రాజ్యాంగాన్ని అందించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో కాసేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. అనంతరం ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ నటరాజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాంగంపై అవగాహన లేకుండా జీవిస్తున్నారని అన్నారు. అందుకు కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేనని అన్నారు. దానికి పూర్తి బాధ్యత వహిస్తూ దేశంలోని ప్రతి పౌరునికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని విధిగా అందించాలని డిమాండ్ చేశారు. దేశ పాలన వ్యవస్థ భారత రాజ్యాంగాన్ని అనుసరించి జరుగుతున్నప్పటికీ ఇంకా ప్రజలకు దాని విలువ తెలియకుండా ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. అణగారిన, పీడిత బాధిత వర్గాలకు, అగ్రకుల పేదలకి భారత రాజ్యాంగం వల్లనే న్యాయం జరుగుతుందని అన్నారు. నూటికి 90 శాతం ప్రజలకు భారత రాజ్యాంగంపై అవగాహన లేకనే ప్రజాస్వామ్యం విఫలమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ గ్రంథాలను ప్రజలకు అందించాలని కోరుతూ ఈనెల 2న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కలెక్టర్లకు, మండల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేసినట్టు గుర్తు చేశారు. అయినా సరే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభించలేదని, అందుకే దశల వారి ఆందోళనలకు డీఎస్పీ పిలుపునిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నెల లక్ష్మణ్, జిల్లా నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, రామచందర్, గంగన్న, శేఖర్, పవన్, నరేష్, రాజేశ్వర్, రాజీవ్, నవీన్, అరవింద్, శ్యామల, శ్రీవాణి, హరి ప్రసాద్, సంతోష్, గణేష్, రమేష్, అశోక్, రమేష్ పాల్గొన్నారు.



గర్భిణులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నాగల్‌కొండ సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాల 33 మంది గర్భిణీ మహిళలకు సోమవారం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్.రాంబాబు, డాక్టర్.రాజమణి రక్త పరీక్షలు నిర్వహించారు. పౌష్టికాహారం లోపాలను నివారించేందుకు తీసుకొనే జాగ్రతలపై వివరించారు. కావాల్సిన మందులను పంపిణీ చేశారు. వారి వెంట హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్, ఏఎన్ఎం మాన్కుబాయి, వైద్యసిబ్బంది అదీప్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.




అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్‌లు

ఆదిలాబాద్‌టౌన్ : ప్రజావాణిలో వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల ప్రజల సమస్యలపై అర్జీలను అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్‌తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, భూ సంబంధ, ఫించన్, స్వయం ఉపాధి, వైద్యం, తదితర సమస్యలపై వచ్చిన అర్జీలను దరఖాస్తుదారులు అదనపు కలెక్టర్లకు అందజేశారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ రమేష్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ శైలజ, జెడ్పీ సీఈఓ గణపతి, డీఆర్డీఓ కిషన్, డీపీఓ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఓ రైతు హల్ చల్...

ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ రైతు అసహనంతో అర్జీని అధికారులపై విసిరి హల్ చల్ చేశాడు. బజార్‌హత్నూర్ మండలం బుతాయికి చెందిన రైతు గోవింద్ తన తండ్రి పేరిట ఉన్న భూమిని మరొకరికి పట్టా చేసి ఇచ్చారని వాపోయారు. ఈ విషయమై పలు మార్లు అధికారులను కలిసిన స్పందన లేదని అసహనం వ్యక్తం చేస్తూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఎన్ని సార్లు రావాలని ప్రశ్నించారు. పోలీసులు జోక్యం చేసుకుని ఆయనను బయటకు పంపడంతో వివాదం సద్దు మణిగింది. అనంతరం అర్జీదారు భార్య రత్నమాలను పిలిచి వివాదం ఉంటే కోర్టులో పరిష్కరించుకోవాలని అదనపు కలెక్టర్ రిజ్వాన్ సూచించారు.



అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
3
మంగళవారం 16 మే 2023

నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని యువకుల, క్రీడాకారులు సకాలంలో వచ్చి క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ఉదయం 8 గంటలకు క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జన్నారం : సీఎం కప్ క్రీడా పోటీలను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ మంగళవారం ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలో ప్రారంభించినట్లు ఎంపీడీఓ అరుణాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 9 గంటలకు మండల కేంద్రానికి రావాలని సూచించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

ఎస్సైగా ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా నియమితులైె ఎస్ఐగా ఆంజనేయులు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల బదిలీల్లో దేవాపూర్ ఎస్సైగా పని చేసిన విజయేందర్ సుల్తానాబాద్‌కు వెళ్లగా బెల్లంపల్లి నుంచి ఆంజనేయులు దేవాపూర్ ఎస్సైగా బదిలీపై రాగా ఈ మేరకు బాధ్యతలను స్వీకరించారు.

మందమర్రిని గ్రామపంచాయతీగా మార్చాలి



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రిని ఇదివరకు ఉన్న విధంగా గ్రామపంచాయతీ చేయాలని మందమర్రి, నార్లపూర్, రామకష్టాపూర్ గ్రామస్తులు సోమవారం మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఏజెన్సీ ప్రాంత హక్కులను పరిరక్షించుకోవడానికి ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. మందమర్రిని గ్రామపంచాయతీగా చేసే వరకు నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామపంచాయతీ చేసిన తర్వాతే మందమర్రిలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేసినేని అరుణ్ కుమార్, పాలమాకుల భీమ్సేన్, ఎండీ ముజాహిద్, భూనేని కిషోర్ కుమార్, కూన సత్యం, సేనేని ప్రదీప్, గుండం శ్రీరామ్, సాగే శ్రీనివాస్, భైరనేని సత్యనారాయణ భూనేని కిషన్, రెడ్డి ఆకాష్, బైర్నేని హరి, మేసినేని మల్లేష్, సెనేని మల్లేష్ నాగుల కార్తిక్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు ఉన్నత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదువులో రాణించాలని జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని చైతన్య జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు తర్వాతి దశ అత్యంత ప్రాధాన్యతమైనదని దానిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సాయిని రాజశేఖర్, డైరెక్టర్ వెంకటేశ్వర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నాయకులు అహ్మద్, రామగౌడ్, నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడి నియామకం



నవతెలంగాణ-కోటపల్లి

కాంగ్రెస్ ఎస్సీ సెల్ చెన్నూర్ పట్టణ అధ్యక్షుడిగా ఈర్ల నారాయణను నియమిస్తున్నట్లు కాంగ్రెస్ ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రామగిరి బానేష్ సోమవారం తెలిపాడు. నియామక పత్రాన్ని కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదగా నారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా తనను చెన్నూర్ పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, పీసీసీ సభ్యులు నూకల రమేష్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పుల్లూరి లక్ష్మణ్, చెన్నూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మా రాజమల్లుగౌడ్, చెన్నూర్ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ, చెన్నూర్ కోటపల్లి మండల అధ్యక్షులు ముత్యాల బాపగౌడ్, మహేష్ తివారి, డీసీసీ సభ్యుడు ఖలీల్, సుకేందర్, సరేష్ పాల్గొన్నారు.

కత్తర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని కత్తర్ల గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు బోయపల్లి ఎంపీటీసీ మాసాడి శ్రీదేవి శ్రీరాములు తెలిపారు. కత్తర్ల రోడ్డు నిర్మాణం కోసం సోమవారం ఐటీడీఏ ఏఈ సాయి నిర్వహణ నిర్మాణం అంచనాలను తయారు చేసినట్లు తెలిపారు. నేషనల్ హైవే నుండి కత్తర్ల వరకు రెండు కిలోమీటర్ల దూరం బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిధులు మంజూరు అయిన వెంటనే రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభిస్తామన్నారు. ఆయనతో రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు మాసాడి తిరుపతి ఉన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ-కాసిపేట

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని, అందరూ క్రీడలపై ఆసక్తి కనబరచాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నారు. సోమవారం కాసిపేట మండలంలోని సోమగూడెం(కే) గ్రామ పంచాయతీలోని క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ క్రీడలు ఓటమని జయించే శక్తిని ఇస్తుందన్నారు. క్రీడలపై ఆసక్తి కనభరిస్తే గెలుపు, ఓటముల స్ఫూర్తితో జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఆడాలని, తప్పుడు దారిలో పోకుండా చెడు అలవాట్లు. పోకుండా మంచిగా ఆడుకోవాలని, ఆరోగ్యగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పోటీలను.పెట్టడం జరిగిందన్నారు. చదువుతో పాటు క్రీడలు అవసరమని, మెంటల్గా, ఫిజికల్గా ఆరోగ్యంగా ఉంటామని, జట్టు స్ఫూర్తి ఉంటుందని, ఓటమితోనే గెలుపు వస్తుందని, అది క్రీడలతో వస్తుందని, దీని ద్వారా శక్తి పెరుగుతుందన్నారు. చదువుతో పాటు తప్పకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, ఎంపీడీఓ ఎంఏ అలీం, తహసీల్దార్ దిలీప్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, సర్పంచ్లు సపాట్ శంకర్, కొరికొప్పుల ప్రమీలాగౌడ్, రాంటెంకి శ్రీనివాస్, అజ్మీర తిరుపతి, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, ఉప సర్పంచులు తిరుపతి, సుమన్ పాల్గొన్నారు.

కెరమెరి : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు స్నేహాభావాన్ని పెంపొందించుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ చహత్ బాజ్‌పాయ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసి సీఎం కప్ క్రీడలను ప్రారంభించి ఆమె మాట్లాడారు. క్రీడలతో శారీరక సౌష్ఠవంతో పాటు ఎంతో మానసికొల్లాసం ఏర్పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. మారుమూల గ్రామాలకు చెందిన యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడాకారులు వ్యక్తి గత బేషజాలకు తావులేకుండా స్నేహశీలతను ప్రదర్శించాలని అన్నారు. ఓటమి చెందిన క్రీడాకారులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. అంతకు ముందు క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పీటీసీ సె డ్మకి ద్రుపత బాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, ఎస్సై వెంకటేష్, సర్పంచ్ రాథోడ్ బయన బాయి, ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్, ఎంఎస్ఓ ఆడే ప్రకాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాథోడ్ ఉత్తం నాయక్ పాల్గొన్నారు.

హాజీపూర్ : మండలంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ మందపల్లి స్వర్ణలత శ్రీనివాస్ ప్రారంభించారు. సోమవారం మండలంలోని పడ్తనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రాంపూర్ శిశు మందిర్ పాఠశాల క్రీడా మైదానంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ, ఎంపీడీఓ మహ్మద్ అబ్దుల్ హై ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా వాలీ బాల్, కబడ్డీ ఆటలను ఆడి సరదాగా గడిపారు. వాలీబాల్, కబడ్డీ ఇతర క్రీడలను నిర్వహించగా క్రీడలను ప్రజాప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ క్రీడా పోటీలు మూడురోజుల పటు పండగ వాతావరణంలో జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కురు శిల్పా-శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దొమ్మటి బాపు, యూత్ ఉపాధ్యక్షులు అలిశెట్టి కోటి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మల్రాజ్ రామారావు, ఎంపీటీసీ జాడి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు హారిక, రూపదేవి, స్వరూప, సరిత, మల్లేష్, వెంకట స్వామి, సాయిరాం, ఉదయ్ కుమార్, రఘు, గణేష్, రాజేష్, శ్రీనివాస్ నాయకులు బేర పోచయ్య, పోతు గురువయ్య, తిరుపతి పాల్గొన్నారు.

పెంచికలపేట్ : మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఎం కప్ పోటీలను తహసీల్దార్ సరిత, ఎస్సై విజయ్‌కుమార్, ఎంపీడీఓ గంగాసింగ్ సోమవారం ప్రారంభించారు. ప్రతి గ్రామంలోని క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంజీవ్, మండల కోఆప్షన్ సభ్యుడు సాజిద్, సర్పంచ్‌లు చంద్రమౌళి, సుధాకర్, శ్రీనివాస్, మధునయ్య పాల్గొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీలను మండలాధ్యక్షురాలు ముండె విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే క్రీడా పోటీల్లో ఆయా గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు క్రీడాపోటీలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ బండె తుకారాం, తహసీల్దార్ రెహిమొద్దీన్, ఎస్సై సాగర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ మనుకుమార్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీపీ డుబ్బుల నానయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయిలోను పోటీ పడవలసి ఉంటుందన్నారు. వాలీ బాల్ అటకు తొమ్మిది జట్లు పాల్గొంటుండగా, కబడ్డీ, ఖోఖో పోటీలను గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల బాబాపూర్‌లో నిర్వహిస్తామని ఎంపీడీఓ మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాస్కూర్ అలీ, ఎస్సై విజయ్ పాల్గొన్నారు.



కెరమెరిలో..



హాజీపూర్‌లో..



పెంచికలపేట్‌లో..



చింతలమానేపల్లిలో..

22న ప్రగతి భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఐకేపీ వీఓఏల సమ్మె పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు నిరసిస్తూ ఈ నెల 22న చేపట్టే ప్రగతి భవన్ ముట్టడిని విజవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, వీఓఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. కలెక్టరేట్ ఎదుట 29వ రోజు కొనసాగుతున్న వీఓఏల సమ్మెలో భాగంగా చేపట్టిన నిరాహార దీక్షను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తూ మహిళలను ఆర్థికంగా చైతన్య పరుస్తున్న విఓఏల వీఓఏల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. న్యాయమైన డిమాండ్ సాధన కోసం చేపట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి వీఓఏల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల జిల్లా అధ్యక్షురాలు సీహెచ్, జ్యోతి, రాష్ట్ర నాయకురాలు సునీత, మండల కార్యదర్శి రమాదేవి, కల్పన, జయ, ఫైమ, శ్రీలక్ష్మి, శారద, సరిత, సురేఖ, సుదీర్, వినోద్, ఓమాజీ, వినోద్, భీంరావ్, ధర్మరాజు, రమేష్, శంకర్, గణేష్, జైవంత్ పాల్గొన్నారు.



రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-తాండూర్

వ్యవసాయంలో భూసార పరీక్షల ఆవశ్యకత ఎంతగానో ఉందని రైతులు మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేసుకోవాలని వ్యవసాయ అధికారి కిరణ్మయి తెలిపారు. మంగళవారం ఖరీఫ్ పంటలకు ప్రస్తుతం అవలంబించవలసిన వ్యవసాయ పనుల గురించి వివరించారు. భూసార పరీక్షల వల్ల నేల ఆరోగ్యం పోషకాల సమతుల్యత తెలుస్తుందని తెలిపారు. పోషకాల హెచ్చుతగ్గులను గుర్తించి ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలన్నారు. నేల రకం పోషకాల సమతుల్యత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నేలలో లభ్యమయ్యే నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుల సమతుల్యలను బట్టి పంటలకు ఎరువులను వాడినట్లయితే అధిక దిగుబడులను పొందవచ్చని తెలిపారు. రైతులు పంట మార్పిడి పద్ధతులను పాటించినట్లయితే చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం రైతులు వేసవి దుక్కులను చేసుకోవాలని సూచించారు. రైతులు యాసంగి హార్వెస్టింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కోత సమయంలో మట్టి పెల్లలు తాలు రాకుండా చూసినట్లయితే ప్రభుత్వ మద్దతు ధల పొందవచ్చని తెలిపారు.

సింగరేణి జీఎంలతో డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-మందమర్రి

సింగరేణిలోని అన్ని ఏరియాల జీఎంలతో సోమవారం డైరెక్టర్ పీపీ డైరెక్టర్ ఓపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓపెన్ కాస్ట్‌లలో మట్టి తొలగింపు, వర్షాకాలంలో ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. 2023-24 సంవత్సరం నిర్దేశించుకున్న 75 మిలియన్ టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా వినియోగదారులకు వేగంగా రవాణా చేసేందుకు కృషి చేయాలని అన్నారు. గనులవారీగా రానున్న కాలంలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోగలిగితే వినియోగదారులకు కావలసిన బొగ్గును అందించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జీ.మోహన్‌రెడ్డి, ఎస్ఓటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, డీవైజీఎం (ఐఈడి) రాజన్న, డీవైజీఎం సివిల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కాసిపేట : మండల కేంద్రంలోని ముత్యంపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 9 గంటలకు నూతనంగా మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ దిలీప్ తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నట్టు పేర్కొన్నారు.

మహిళా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాసిపేట

మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ రామారావు తెలిపారు. మైనర్ బాలికల నుంచి 18 ఏండ్లు నిండిన యువతులు, మంహిళలు కూడా ఈ పథకానికి అర్హులని, ఈ పథకంలో వడ్డీ రేటు 7.5 శాతంగా ఉంటుందని, రూ.1000 నుంచి రూ.2,00,000 వరకు పొదుపు చేసుకోవచ్చన్నారు. ఈ పథకాన్ని మంచిర్యాల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్, పాన్, 3 పాస్ ఫోటోలతో పోస్టాఫీస్‌లో కలిసి ఖతాను ఓపెన్ చేసుకోవచ్చని వివరించారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశాం అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో భాగంగా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటనే తరలించాలి

నవతెలంగాణ-జన్నారం

వరి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేసి గోదాములకు తరలించాలని మంచిర్యాల అదనం కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆర్డీఓ ఏ.వేణు సూచించారు. సోమవారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మితంగా తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రాఘవేంద్ర రైస్ మిల్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేగవంతంగా తూకాలు వేసి గోదాములకు తరలించలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ కిషన్, ఏపీఎం బుచ్చన్న ఉన్నారు.

నిమిషం ఆలస్యమైనా పాలిసెట్ పరీక్షకు అనుమతి లేదు

నవతెలంగాణ-నస్పూర్

మూడు సంవత్సరాల పాలిటెక్నిక్(డిప్లమా)లో ప్రవేశానికి మే 17 బుధవారం(పాలిసెట్- 2023) పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబడదని జిల్లా కోఆర్డినేటర్, సింగరేణి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 11 నుంచి 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 10 గంటల వరకు చేరుకోవాలని సూచించారు. మంచిర్యాల, నస్పూర్ పట్టణంలో 9 కేంద్రాలలో 2232 మంది విద్యార్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కాని వారు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఏదైనా ఐడి ప్రూఫ్ తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోనికి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని సూచించారు.

నేటి నుంచి వరి ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని మల్కేపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్టు ధర్మారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నీలా రాంచందర్ తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభిస్తారని, ప్రజా ప్రతినిధులందరూ హాజరు కావాలని కోరారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 16 మే 2023

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కడెం



మండలంలోని అంబారిపేట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కొప్పుల లక్ష్మీ లచ్చన్న, ఎంపిటిసి కట్ల సింధుజ సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ నగేష్, రాజేష్ ఐకేపీ సీసీలు స్వామి, జ్యోతి రైతులు పాల్గొన్నారు.

బంజారా జిల్లా నూతన అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని మహాగావ్ గ్రామానికి చెందిన జాదవ్‌రెడ్డి నాయక్ రెండు రోజుల క్రితం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ నూతన జిల్లా అధ్యక్షునిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో బంజారా నాయకులు శాలువాతో సన్మానించారు. సమాజం కోసం నిత్యం సేవలు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బంజారా నాయకులు డీఎస్పి చౌహన్ రఘునాథ్, సర్పంచ్ రాథోడ్ యశ్వంత్‌రావ్, బాదావత్ పూర్ణ చందర్ నాయక్, రాజు నాయక్, రాథోడ్ విష్ణు, చౌహన్ శ్రీనివాస్, జాదవ్ ఇందల్ సింగ్, రాథోడ్ పురుషోత్తం, జాదవ్ రోహిదాస్, కార్తిక్ రాథోడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువతలో క్రీడా నైపుణ్యం వెలికితీయడమే లక్ష్యం

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్
- మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

యువతలో క్రీడా నైపుణ్యం వెలికి తీయడమే సీఎం కప్ ఉద్దేశమని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ తెలిపారు. మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా కేంద్రాల్లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీల ద్వారా యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యమని తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి మానసికంగా, శారీరకంగా వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన క్రీడా పోటీల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టే క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 29 నుండి 31 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి మణెమ్మ ఎంపీపీ మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రెబ్బెన : మండలంలోని గోలేటిలో సీఎం కప్ మండల లెవల్ కబడ్డీ, వాలీబాల్ పోటీలను సోమవారం భీమన్న మైదానంలో కలెక్టర్ బొర్కుడె హేమంత్ సహదేవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం క్రీడలు నిర్వహిస్తోందన్నారు. క్రీడాకారులంతా స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు అడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, సర్పంచ్ పోటు సుమలత శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ శ్రీనివాస్, సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ ఎల్ భూమేష్, ఎంఈఓ వెంకటేశ్వరస్వామి, ఎంపీఓ అంజత్‌పాషా, జాగృతి అధ్యక్షురాలు శంకరమ్మ, ఎంపీటీసీ సంఘం శ్రీనివాస్, పీటీ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కౌటాల : మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఈర్ష్యా ద్వేషాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో క్రీడలను ముగించాలన్నారు. వీటిని



ఆసిఫాబాద్‌లో...

మూడు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయికి పంపించి అక్కడ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీన్‌కుమార్, ఎంపీడీఓ నస్రుల్లాఖాన్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్, ఎంపీఓ మౌనిక, నాయకులు డబ్బ బాపు, మధూకర్, పందిర్ల శ్రీనివాస్, కార్యదర్శి సాయికృష్ణ, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జైపూర్ : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలాల వారీగా సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహిస్తోందని ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మన్ అన్నారు. శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో తహసీల్దార్ మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరవిందరావుతో కలిసి ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు తమ వ్యక్తిగత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు జిల్లా స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.



రెబ్బెనలో...



కౌటాలలో...



జైపూర్‌లో...

అనారోగ్యంతో బీఎస్పీ మండల అధ్యక్షుడి మృతి

నవతెలంగాణ-కెరమెరి



బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలోని శివగూడకు చెందిన భీంరావు బీఎస్పీ పార్టీలో చురుగ్గా పనిచేసేవారని గ్రామస్తులు పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఆదివారం గ్రామస్తులతో కలివిడిగా ఉన్నప్పటికీ రాత్రి అస్వస్థతకు గురై మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కనక ప్రభకర్ కలిసి పరామర్శించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని సాత్మోరి గ్రామంలో సోమవారం బాల్య వివాహం జరుగుతున్న సమాచారంతో అధికారులు అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి అధికారులు గ్రామస్తులకు వారి కుటుంబ సభ్యులకు వివరించి నచ్చజెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి స్వామి, సోషల్ వర్కర్ రవికాంత్, 1098 కౌన్సిలర్ రాకేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, ఏఎస్సై అశోక్ రెడ్డి, గ్రామ పటేల్ భీంరావ్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ డివిజన్‌లో ప్రారంభమైన తునికాకు సేకరణ

- కూలీలకు ఆదాయం



నవతెలంగాణ-బెజ్జూర్

కాగజ్‌నగర్ డివిజన్‌లో తునికాకు సేకరణ సోమవారం నుండి ప్రారంభమైంది. డివిజన్ పరిధిలోని బెజ్జూర్, కర్జెల్లి, సిర్పూర్(టి), కాగజ్‌నగర్ రేంజ్‌లో తునికాకు సేకరణను ప్రారంభించారు. ప్రభుత్వం తునికాకు 50 ఆకుల ధర రూ.మూడు నిర్ణయించింది. గ్రామాల్లో కూలీలు ఉదయం నుండే తునికాకు సేకరణ కోసం అటవీ ప్రాంతాలకు వెళ్లి తునికాకు సేకరించి, కట్టలుగా కట్టి కళ్లాల్లో తునికాకు విక్రయిస్తుంటారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తునికాకు నికర ఆదాయం రాయల్టీ విడుదల చేయడంతో తునికాకు వైపు కూలీలు ఆసక్తి చూపుతుండటంతో కూలీలు బిజీగా గడుపుతున్నారు. కాగజ్‌నగర్ డివిజన్ బెజ్జూర్ రేంజ్‌లో 25 కళ్లాల్లో తునికాకు సేకరణ ప్రారంభమైనట్టు బెజ్జూర్ రేంజ్ అధికారి దయాకర్ తెలిపారు. నాణ్యమైన ఆకును సేకరించాలని కోరారు.

మద్యం మత్తులో పురుగులమందు తాగి ఆత్మహత్య



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని డబ్బా బారేగూడ గ్రామానికి చెందిన గుర్లే చిన్నూబాయి(50) మద్యం మత్తులో పురుగుల మందు తాగి సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. చిన్నూబాయి గత కొంత కాలంగా మద్యానికి బానిసయి, మద్యం మత్తులో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగడంతో అపస్మారక స్థితిలో వెళ్ళింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు పురుషోత్తం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అమ్మవారి సన్నిధిలో నాందేడ్ ఎంపీ పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారిని సోమవారం నాందేడ్ ఎంపీ ప్రతాప్ పాటిల్ దర్శించుకొని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ఎంపీతో ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించారు. ఎంపీని ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. వీరి వెంట స్థానిక బీజేపీ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా క్రీడాపోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెబ్బెన పోలీసుల ఆధ్వర్యంలో కుమురంభీం జిల్లా యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని సీఐ అల్లం నరేందర్, ఎస్సై ఎల్.భూమేష్ అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.15,116 వేలు, ద్వితీయ బహుమతి రూ.10,116 వేలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు వారి పేర్లను ఈ నెల 19వ తేదీలోపు రెబ్బెన పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొనే జట్టు సభ్యులు తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలని కోరారు. ఈ పోటీలు గోలేటిలోని భీమన్న మైదానంలో జరుగుతాయన్నారు. ఈ పోటీలు 20, 21, 22 తేదీల్లో డే అండ్ నైట్ మ్యాచ్‌లు నిర్వహించబడుతాయన్నారు. మ్యాచ్‌లో పాల్గొనే జట్టు సభ్యులకు భోజన వసతి ఉంటుందన్నారు. ఆటలో ఎంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమన్నారు. మరిన్ని వివరాల కొరకు 7036532766, 9966775388, 8555903856, 8712670532 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - బెజ్జూర్

మండలంలోని ముంజంపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ చాపిలి కళావతి, ఉప సర్పంచ్ గజం అశోక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేసిందని, కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు బశరత్‌ఖాన్, వైద్యాధికారి సాయికృష్ణ, మాజీ సింగిల్‌విండో చైర్మన్ వెంకన్న, బీఆర్ఎస్ అధ్యక్షుడు సకారాం, నాయకులు బానయ్య, శ్రీనివాస్, అంకులు, చాపిలె సత్తన్న పాల్గొన్నారు.

ముథోల్ : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు లావణ్య రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంధత్వం నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణలత దత్తాద్రి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖైరిగూడ ఓసీని సందర్శించిన డైరెక్టర్



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీని ఖైరిగూడ ఓసీని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు అధికారి జి.వెంకటేశ్వర్‌రెడ్డి, బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత, సివిల్ పనులపై సమీక్షించారు. అనంతరం వట్టివాగు రెండో డైవర్షన్ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. వర్షాకాలం లోపు సివిల్ పనులు, కట్టల నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులకు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కెహెచ్ఎన్ గుప్తా, ఏజీఎం తిరుమలరావు, పీఓ ఎన్ ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, డీజీఎం సివిల్ సత్తిబాబు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీని తక్షణమే అరెస్టు చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

మహిళ మల్లయోధులను(రెజ్లర్స్) లైంగికంగా వేధిస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డి.బ్రహ్మానందం డిమాండ్ చేశారు. ఢిల్లీలో మహిళా మల్లా యోధులు చేస్తున్న న్యాయపోరాటానికి మద్దతుగా ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ 2023 మే 15న దేశ వ్యాప్తంగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని ఈ పిలుపులో భాగంగా సోమవారం షిర్కే సెంటర్‌లోని సివిల్ కార్యాలయం ముందు ప్లకార్డ్స్‌లతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీల్లో పతకాలను సాధించిన మహిళ మల్లయోధులను (రెజ్లర్లను), రెజ్లింగ్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షుడు, ఎంపీ అయినా బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదులు చేసి, ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతి యుతంగా నిరసన



తెలుపుతున్న మహిళా రెజ్లర్లపై మే 3వ తేదీ రాత్రి పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. లోక్ సభ సభ్యుడైన బ్రిజ్ భూషణ్ పై చర్య తీసుకోకుండా బాధితులపైనే పోలీసులు విరుచుకు పడడం, బీజేపీ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తుందని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం నేరస్తులకు అండగా నిలవడం సిగ్గుచేటన్నారు. మహిళా రెజ్లర్లకు ప్రజల నుండి వస్తున్న, సానుభూతి, మద్దతుకు భయపడి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కూడా అతనిపై చర్య తీసుకోకపోవడం, విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ, పీఓడబ్ల్యూ నాయకులు బి. రాజేందర్, ఎం.శంకర్, తిరుపతి, అనిల్, అప్పారావు, రాజయ్య రాజు, పోషం, మహేష్, నాగరాజు, పరశురాం, లచ్చమ్మ, నర్సమ్మ, కమలమ్మ, తిరుమల, శారద, రాజమ్మ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి క్వారీలు

- జాతీయ రహదారి పేరుతో అక్రమ మార్గంలో తరలిపోతున్న మట్టి
- అధికారులు జోక్యం చేసుకోవాలని వినతి



నవతెలంగాణ-జైపూర్

మండల పరిధి ఇందారం, రామారావుపేట్ సరిహద్దుల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి క్వారీలు ఏర్పాటు చేస్తున్నారని ఇందారం ఎంపీటీసీ అర్కె స్వర్ణసంతోష్‌యాదవ్ ఆరోపించారు. వరంగల్-నాగాపూర్ జాతీయ రహదారి అవసరాల కోసమని పర్మిషన్ పొందుతున్న అక్రమార్కులు జాతీయ రహదారికి కాకుండా ఇతర ప్రాంతాలకు మట్టిని తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్ మోహన్‌రెడ్డితో మైనింగ్ ఏడీని కలిసి ఫిర్యాదు చేశారు. రాత్రీపగలు తేడా లేకుండా వందలాది లారీల్లో మట్టిని తరలిస్తుండగా అధిక లోడుతో పాటు అధిక స్పీడ్‌తో లారీలను నడుపుతుండటంతో పరిసర గ్రామాల వారు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. మైనింగ్ నుండి అనుమతి పొందిన విధంగా కాకుండా ఇక్కడి మట్టిని జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేస్తున్న వెంచర్లకు తరలిస్తున్నారన్నారు. క్వారీ ఏర్పాటు విషయమై ఏడీ మైనింగ్ నుండి పర్మిషన్ పొందినా లొకేషన్ గుర్తించాల్సింది రెవెన్యూ అధికారులు కావడంతో ఇందులో ఏడీ మైనింగ్ మాత్రమే ఉండదని అధికారులు తప్పించుకుంటున్నారని తెలిపారు. పర్మిషన్ పొందిన లొకేషన్ సరైందా కాదా అనే విషయాన్ని స్థాన పరిశీలన చేసి నిర్ధారిస్తామని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా నిబంధనల మేరకు మట్టి తవ్వడం కోసం మాత్రమే అనుమతించాలని గ్రామస్తులు, గ్రామ పంచాయతి వార్డు మెంబర్ రత్న రాకేశ్, కొర్వి శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు.



వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అకాల వర్షాలతో జిల్లాలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ దుర్గం కళావతి డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్‌తో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది వర్షాకాలంలో అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి నేటి వరకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో జిల్లాలో పంటలు దెబ్బతిన్నా వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించలేదని ఆరోపించారు. వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, తేమ పేరిట క్వింటాల్‌కు ఐదు నుంచి పది కిలోల వరకు కోత విధిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరస్వతి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు లచ్చన్న, పెంటయ్య హనుమంతు, మహేష్, పొచ్చన్న పాల్గొన్నారు.